ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం దిన

విజయవాడ
బుధవారం
29—1—1975
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 293
పుటలు : 4
వెల : 25 పైసలు

అందమైన వజ్రములు
ద్వి గుణీకృతమైన
ఆనంద మిచ్చే బహుమతి....
అది మంచిదై వుండాలి
పైగా మీరే యివ్వదలిచింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
బొ పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రిటన్ బజారు, మద్రాస్-3.




## సభాపతిగా శ్రీ రేబాల దశరథ రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28: ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా శ్రీ రేబాల దశరథ రామిరెడ్డి నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కాంగ్రెసు పార్టీ అభ్యర్థి అయిన శ్రీ దశరథరామిరెడ్డితో పాటు ప్రతిపక్షంనుంచి పోటీగా అభ్యర్థి పత్రాలు దాఖలు చేసిన సోషలిస్టు డెమొక్రాటిక్ ఫ్రంటు నాయకుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి, పీపుల్స్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు తమ అభ్యర్థి పత్రాలను ఉపసంహరించుకోవటంతో శ్రీ దశరథరామిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక సాధ్యపడింది.

నేటి ఉదయం 10 గంటలకు శాసనసభ సమావేశం కాగానే అధ్యక్ష స్థానాన్ని అలంకరించిన ఉపసభాపతి శ్రీ రహమాన్ ఖాన్ యిరువురు ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థిత్వాల ఉపసంహరణను గురించి సభకు తెలుపుతూ తాత్కాలికంగా శ్రీ దశరథరామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

ఆనంతరం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, రిపబ్లికన్ పార్టీ సభ్యురాలు శ్రీమతి జె. శశ్యకిబాయ్, సభ్యుల స్థానంలో కూర్చున్న పుష్ప శ్రీ దశరథరామిరెడ్డిని అధ్యక్ష స్థానానికి గౌరవ సూచనగా తీసుకుని వెళ్లి ఆసీనులను చేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ కృష్ణ, శ్రీ దశరథరామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ పూర్వ సభాపతులు వెలకొల్పిన సత్సంప్రదాయాలను నిలబెడుతూ సభా గౌరవ మర్యాదను మరింత యినుమడింపచేసే విధంగా ఆయన సభాపతి పదవిని నిర్వహించగలరనే ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే నానాటికి పెరుగుతున్న కాంగ్రెసు పార్టీ సంఖ్యాబలానికి కాకుండా సభ్యుల వాదనలోని విషయ పరిపుష్టికి సభాపతిగా ఆయన ఎక్కువ ప్రాధాన్యతను యిస్తూ వుంటారని తాము విశ్వసిస్తున్నామని చెప్పారు. తాను కేవలం కాంగ్రెసు అభ్యర్థిగా కాకుండా, ఏకగ్రీవ ఎన్నిక దృష్ట్యా ప్రతిపక్షాల అభ్యర్థిగా వ్యవహరిస్తూ సభా నిబంధనలను ప్రజలకు శాసనసభ మరింత ప్రయోజనకరం కాగల విధంగా నిర్వచనం యిస్తూ అవసరమైనప్పుడు ఆ నిబంధనలను వివరించడానికి కూడా వెనుదీయకుండా ఆయన వ్యవహరించగలరని ఆశిస్తున్నామని కూడా శ్రీ కృష్ణ అన్నారు.

ఎస్. డి. ఎస్. నాయకుడు శ్రీ శ్రీనివాసులు రెడ్డి సభ్యుల హక్కులను సభాగౌరవాన్ని మంచి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ శ్రీ దశరథరామిరెడ్డి తమ కార్యవ్యాప్తి నిర్వహించగలరని ఆశిస్తున్నామన్నారు.

అటుపిమ్మట సభానాయకుడు శ్రీ వెంగళరావు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ కృష్ణ, యితర పక్షాల నాయకులు, సభ్యులు శ్రీ దశరథరామిరెడ్డి గుణగణాలను, రాష్ట్రంలో వివిధ రంగాలలో చేసిన బహుముఖ సేవను వస్తుతిస్తూ ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శ్రీ దశరథ రామిరెడ్డిని అభినందిస్తూ పార్లమెంటు సభ్యునిగా, శాసన సభ్యునిగా, వ్యాయవాదిగా ఆయన పుష్క నాలుగు దశాబ్దాల అనుభవాన్ని ప్రయోజనకరంగా వాడుకోవాలనే ఉద్దేశ్యంలోనే ఆయనను సభాపతి పదవికి ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఏకగ్రీవ ఎన్నికకు తోడ్పడిన ప్రతిపక్ష సభ్యులను కూడా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలో క్రమ్రుతం నెలకొని వున్న పరిస్థితులలో శాసనసభ బాధ్యత మరింత ఎక్కువైనదని యీ సభ హుందాగా, మరింత ఎక్కువగా ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయగలిగేట్లు శ్రీ దశరథరామిరెడ్డి కృషి చేయగలరనడంలో తమకు సందేహం లేదని ముఖ్యమంత్రి అన్నారు. తమ కర్తవ్య నిర్వహణను ఆయన నిష్పాక్షికంగా సభను చక్కగా నడ్పగలిగేలా సహకరించాలనే పేరు ప్రతిష్ఠలు తెచ్చుకునే విధంగా వ్యవహరించేట్లు తమ నుండి సంపూర్ణ సహకారాలు అభిస్తాయని హామీ ఇచ్చారు.

అంటే కాంగ్రెసు పార్టీ నాయకుడు సభాపతి పదవికి అభ్యర్థిని నిర్ణయించేటప్పుడు సభాపతి పదవికి గల గౌరవ ప్రతిపత్తి దృష్ట్యా ప్రతిపక్షాలను కూడా సంప్రదించి వుండవలసిందని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు. "ఆయన దృష్టిలో ప్రతిపక్షాలు అనేవి చచ్చిపోయాయా?" అని సభ్యుడు ప్రశ్నించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అంగీకారం అసమంజసం కదా అని అయనవాదిస్తూ, ఒక వ్యక్తి ఏకగ్రీవ ఏ నేత రాజీనామా వ్యవస్థకు తగదని చెప్పారు.

పి. డి. నాయకుడు శ్రీ ఎ. శ్రీకాములు పోలీసు రాజ్యంగా తయారయిన ప్రస్తుత ప్రభుత్వ పాలనలో శాసనసభ కూడా పోలీసుల సహాయంతో పని చేసే పరిస్థితి తాపు లేకుండా శ్రీ దశరథరామిరెడ్డి సభాపతి పదవిని నిర్వహించాలన్నారు. పార్లమెంటు ప్రజాస్వామ్యం అనేకమైన పరీక్షలను గడ్డు అవస్థలను ఎదుర్కొంటూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం సన్నగిల్లుతున్న పరిస్థితులలో శాసన సభల నిర్వహణాధికారులు సభలు బాధ్యతలు మరింతగా పెరిగినవి అయిన సమర్థించాలని శ్రీ శ్రీకాములు కోరారు.

ఈ సమావేశంలో ప్రముఖులు సభ్యులందరు పూర్వ సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి తమ పదవి నిర్వహణలో ప్రదర్శించిన సహనము హుందాతనము దక్షత గుణగణాలను అభినందనలు తెలిపారు. ప్రముఖంగా అనేకోద్రేకాలు సెగిలినప్పుడు హాస్యోక్తులతో చిరునవ్వుతో చాకచక్యంతో ఆయన వ్యవహరిస్తూ సాఫీగా సభాకార్యక్రమాలు కొనసాగడానికి అనుసరించిన పద్ధతులను వారు శ్లాఘించారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాం) మాట్లాడుతూ శ్రీ దశరథరామిరెడ్డి కూడ శ్రీ పిడతల రంగారెడ్డి వలెనే వ్యవహరించుకున్నట్లయితే సంపూర్ణ సహకారం తమకు లభిస్తుందని పేర్కొన్నారు.

సుమారు సమాన సంఖ్యలో కమ్యూనిస్టు దశరథరామిరెడ్డి, లనే పేరుతో వున్న రెండు అభ్యర్థుల్ని సార్వజనీకం చేసుకునేట్టుగా రాష్ట్రంలో రాజ్యాంగ స్థాపనకు మార్గం చూపగలరని ఆశిస్తున్నామన్నారు. సభ్యుల హక్కుల పరిరక్షణలో శ్రీ దశరథరామిరెడ్డి జంకుగొంకులు లేకుండా వ్యవహరించాలని శ్రీ కుడి పూడి (సభాకరరావు (కాం) విజ్ఞప్తి చేశారు. సభ్యులు మరింత సమర్థవంతంగా శాసనసభ ప్రజలు యింకా ఎక్కువ ప్రయోజనకరంగా పని చేయుగలిగేట్టుగా సభ్యులు కావలసిన సౌకర్యాలను సమకూర్చడానికి శ్రీ దశరథరామి

(మిగతా 2 వ పేజీలో)

## నిష్పాక్షికంగా కర్తవ్య నిర్వహణ: రేబాల హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 28: శాసనసభ సభాపతిగా తమ విద్యుక్తధర్మ నిర్వహణలోనప్పక్ష పాతంగా, అన్ని పక్షాలపట్ల, అన్ని సమస్యల పట్ల సమ దృష్టితో తాము వ్యవహరించ గలమని నేడు సభాపతిగా ఎన్నికయిన శ్రీ రేబాల దశరథరామిరెడ్డి సభలో అన్ని పక్షాల నాయకులు, శాసన సభ్యులు, తమను గురించి చేసిన ప్రశంసలకు సమాధానం చెబుతూ హామీ యిచ్చారు.

ఈ కర్తవ్య నిర్వహణలో సభా గౌరవమర్యాదలు యినుమడించే విధంగా నడుచుకోవడానికి శక్తివంచన లేకుండా తాము పని చేస్తామని ఆయన పేర్కొంటూ, ఈ సందర్భంలో సభ్యులందా తమ సంపూర్ణ సహకారాలు తమకు లభింప జేయాలని విజ్ఞప్తి చేశారు.

తమ ఏకగ్రీవ ఎన్నికకు అనుమతిగా అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకున్న శ్రీ శ్రీనివాసులు రెడ్డికి, శ్రీరాములుకు, అన్ని యితర పక్షాల సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలుపుతూ, సభ్యుల ఆదరాభిమానాలతో తాము పూర్వ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, మంచి సంప్రదాయాలు నెలకొల్పడానికి ప్రయత్నిస్తామని అన్నారు.

## అన్నిచోట్లా పుష్కలంగా రాబీపంట: పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 28: దేశంలో ప్రతిచోటా రబీపంట చాలా బాగుందని కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల మంత్రిత్వానికి అందిన కడపటి వార్తలలో తెలుస్తున్నది.

స్వేచ్ఛా విపణిలో ఆహారధాన్యాల సేకరణ తక్కువగా వుండే దోరణి కూడా అట్లాగే కొనసాగుతున్నది, అని తమ మంత్రిత్వపు పార్లమెంటు సలహా సంప్రతింపుల సంఘ సమావేశంలో శ్రీ జగ్జీవన్‌రామ్ చెప్పారు.

దేశంలో కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా కోతలు అవటం మూలాన హార్వెస్టింగు ధాన్యం రావటం ఆలస్యం అయినప్పటికీ ఖరీఫ్‌పంట సేకరణ దాదాపు గత సంవత్సరంలోలాగే బాగానే వుంటుందని భావిస్తున్నట్లుకూడా శ్రీ రామ్ పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర రవాణాల పంపిణీలో తగాదాలను శీఘ్రంగా పరిష్కారం చేయాలని సమావేశంలో పలువురు సభ్యులు గట్టిగా వాదించారు. ఈ తగాదాలు అపరిష్కృతంగా వుండటమూ, దేశం మొత్తం మీద 115 దాకా నీటిపారుదల ప్రాజెక్టులు నిల్చిపోయినై అని వారు అన్నారు.

నేటి వరకు జరిగిన మొత్తం ఖరీఫ్ ధాన్యాల సేకరణ బియ్యం సేకరణ పరుగునా 22.77 లక్షల టన్నులు, 19.43 లక్షల టన్నులు అని సమావేశంలో వెల్లడించటం జరిగింది. 1973—74 లో వీటి సేకరణ పరుగునా 25.3 లక్షల టన్నులూ, 23 లక్షల టన్నులు జరిగింది.

గత నాలుగేండ్లలో బియ్యం సేకరణ 1970—71 లో 31.96 లక్షలటన్నులు, 1971—72 లో 31.16 లక్షలటన్నులూ 72—73 లో 27.06 లక్షల టన్నులూ, 73—74 లో 38.86 లక్షల టన్నులు జరిగినది.

కొత్త పద్ధతిలో కర్మాగారాలకు ఉదారంగా చక్కెర సరఫరా ఆర్డర్లు, ఇవ్వనీ తేనిదో వెరకు ఉత్పత్తిదారులకు డబ్బు చెల్లించటం వాటికి కష్టసాధ్యం కాగలదనీ, శ్రీ కె. నూర్బ నారాయణ (ఆంధ్ర), గుజ్జి నాయుడు వేదగిరి ఆయన చెప్పినదానికి ప్రత్యుత్తరం ఇచ్చారు. చక్కెర సరఫరా ఆర్డర్లు యివ్వడం ఆలస్యం అయితే ఉత్పత్తి తగ్గుతుందని, ఇప్పుడు చక్కెర ధరలు పెరుగుతున్నవని, ఇప్పుడు

## గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. పుష్య బహుళ విదియ :

1975వ సం. జనవరి 29 బుధవారం బుధ: బ. విదియ: ఏ. 1.05, మఘ : రా 7.32, వర్జ్యం : ఉ. 9.02 మొదలు 10.26 వరకు. దు. 2.37 మొదలు 4.02 వరకు

1975 వ సం.జనవరి 30 గురువారం గురు : బహుళ తదియ ఉ. 9.30, చవితి: తె. 6.17, పుబ్బ: సా 4.48 వర్జ్యం: రా. 11.18 మొదలు 12.45 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పనివల్ల యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. పుష్య బహుళ విదియ:
బుధవారం

## గవర్నర్ ప్రసంగం

—:o:—

ఆంధ్రప్రదేశ్ ఉభయ శాసన సభల సమావేశాలను ప్రారంభిస్తూ తాత్కాలిక గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి తమ ప్రసంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలవల్ల, రాష్ట్రం వివిధ రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ పరిస్థితి మెరుగుపడి ఆహారధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిని అందుకొన్నదని, విద్యుచ్ఛక్తి పరిస్థితి కూడా మెరుగైందని, పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం ఏర్పడిందనీ, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడానికి అధికంగా కేటాయింపులు జరిగాయని, వన్నులు ఎక్కువ చేయడం ద్వారా వనరులు పెట్టబడికి అవసరమైన వనర్లను ప్రభుత్వం సమీకరించుకోగలిగిందని ఆయన వివరించారు.

ఈ ప్రసంగాన్నిబట్టి రాష్ట్రంలో పరిస్థితి మెరుగైనట్లు కనిపించవచ్చుగాని, సంతృప్తి చెందగలిగినంతగా మెరుగు కాలేదు. ఆహారధాన్యాల ఉత్పత్తి 86 లక్షలటన్నులకు పెరిగి, ఇతరరాష్ట్రాలకుకూడా సప్లయి చేయగల స్థితిలో ఉన్నప్పటికీ ఇక్కడ ధరలు ఇంకా మండిపోతూ, పండినపంట మార్కెట్‌కు అందక జనం కటకటపడక తప్పడం లేదు. దీనికితోడు మిగతా నిత్యావసర వస్తువుల ధరలుకూడా అధికంగా ఉంటూ కొన్ని వస్తువులు దొరకని స్థితికూడా ఏర్పడింది.

విద్యుదుత్పత్తి విషయంలో ఈ మధ్య పరిస్థితి కొంత మెరుగైనప్పటికీ కొరతపూర్తిగా తొలగలేదు. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ఇప్పుడు నిర్మాణంలోఉన్న విద్యుత్ ప్రాజెక్టులు పూర్తిఅయినా అవి సరిపోవని అంటున్నారు. అందుకే గవర్నర్ తమ ప్రసంగంలో సూపర్ థర్మల్ కేంద్రాల విషయం ప్రస్తావించారు. ఇందుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఇదివరకే కొన్ని ప్రతిపాదనలను ఢిల్లీకి పంపి ఉన్నా, ఇప్పుడు కొందరు ప్రముఖులు సూపర్ థర్మల్ కేంద్రాలు మన దేశానికి పనికిరావనే వాదాన్ని లేవదీసినందున కేంద్రానికి ఎంతో నచ్చజెబితేగాని ఇవి వచ్చే అవకాశం కనిపించడంలేదు.

పంచవర్ష ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి ప్రశంసనీయమనే అనాలి. 1973—74లో 89 కోట్లుగా ఉన్న వార్షిక ప్రణాళిక పెట్టుబడిని వర్తమాన సంవత్సరంలో 142 కోట్లకు పెంచుకోగలిగింది. వచ్చే ఏడు ఈ పెట్టుబడి మరికొంత ఎక్కువగానే ఉంటుంది. అయితే, పెరిగిన పెట్టుబడి దామాషాలో కేంద్రం తన సహాయాన్ని పెంచే అవకాశం లేకపోతే, వ్యవసాయానికి, విద్యుచ్ఛక్తికి అత్యధిక ప్రాధాన్యంఇచ్చే ఈ వార్షిక ప్రణాళిక భారాన్నిరాష్ట్రప్రభుత్వం సొంత వనర్లపై ఆధారపడి ఎంతమటుకు భరించగలదో తెలియదు.

అసలు రాష్ట్రం అభివృద్ధికి తలపెట్టిన కార్యక్రమాలు సత్వరడక వడుస్తున్నాయంటే, మన రాష్ట్రంపట్ల కేంద్ర ప్రభుత్వపు చిన్నచూపే కారణమవాలి. నాగార్జునసాగర్ వంటి యావద్దేశ ప్రయోజనంగల ప్రాజెక్టు విషయంలోనే కేంద్రం ఉదాసీనంగా ఉన్నప్పుడు, మిగతా వాటి విషయం వేరే చెప్పనక్కరలేదు. కనుక రాష్ట్ర సమగ్ర పురోభివృద్ధికి చర్యలు సంకల్పించినంతమాత్రాన సరిపోదు. ఆ చర్యలు ఫలోన్ముఖం కావడానికి అవసరమైనంతగా కేంద్ర సహాయాన్ని సాధించడంలోనే రాష్ట్ర ప్రభుత్వ దక్షత ఇమిడి ఉంటుంది.

# గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన పొడిగించే యోచన: అద్వానీ తీవ్ర నిరసన

రాజకోట, జనవరి 28: గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన పొడిగించే ఆలోచన పట్ల జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ విన్న తీవ్ర నిరసన తెలియజేశారు.

అలాంటి పొడిగింపు ఎంతమాత్రం సమర్థనీయం కాదనీ, ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి అక్కడ పరిస్థితి మామూలుగా ఉన్నదనీ ఆయన పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

మార్చి 9 వ తేదీ నాటికి గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టి సంవత్సరం నిండుతుంది.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పొడిగించాలని అధికార పక్షం ఆలోచించడానికి రెండు కారణాలు ఉండి ఉండవచ్చునని శ్రీ అద్వానీ తెల్పారు. ప్రస్తుతం దేశంలో కాంగ్రెసు వ్యతిరేకత బలీయంగా వ్యక్తమవుతుండటం ప్రజల కారణమని ఆయన అన్నారు. రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో అనైక్యత, అంతఃకలహాలు పెచ్చు మీరడం రెండవ కారణమని చెప్పారు.

రాష్ట్రపతిపాలన పొడిగింపు ప్రతిపాదనను పార్లమెంటుతోనూ, వెలుపల కూడా తాము వ్యతిరేకించగలమని శ్రీ అద్వానీ తెల్పారు.

ఏమైనప్పటికీ మే నెలలో పార్లమెంటును అకస్మాత్తుగా ఎన్నికలు జరుగుతాయని తాము గట్టిగా విశ్వసిస్తున్నామనీ, రాష్ట్ర శాసన సభకు కూడా అప్పుడే ఎన్నికలు జరుగుతాయనీ ఆయన చెప్పారు.

స్వల్ప-వ్యవధిలో ఎన్నికలు సమాయత్తం కావడం ప్రతిపక్షాలకి ఇబ్బందిగా ఉంటుందనీ అయినప్పటికీ అధికార పక్షం సవాలును ఎదుర్కొనడానికి తమ పార్టీ సిద్ధంగా వున్నదనీ శ్రీ అద్వానీ అన్నారు.

విలేఖరుల ప్రశ్నలకు శ్రీ అద్వానీ సమాధానం చెబుతూ ప్రతిపక్షాలు ఉమ్మడిగా ఎన్నికల వ్యూహాన్ని రూపొందించుకోవ గలవన్న ఆశాభావాన్ని శ్రీ అద్వానీ వ్యక్తం చేశారు.

గుజరాత్‌లో సంస్థా కాంగ్రెసు వ్యక్తిపై ఆధారపడి ఎన్నికలలో పోటీ చేస్తుందని వెలువడిన ప్రకటనను శ్రీ అద్వానీ ప్రస్తావించి, ఆ నిర్ణయం శాసనసభ ఎన్నికలకు మాత్రమే వర్తిస్తుందని శ్రీ మొరార్జీ తమతో చెప్పారనీ, కానీ అది శాసనసభ ఎన్నికలకు, లోక్‌సభ ఎన్నికలకు, కూడా వర్తిస్తుందని శ్రీ హితేంద్రదేశాయ్ అన్నారని తెల్పారు.

'గుజరాత్ ప్రజలు మార్పు కోరుతున్నారు. వారు సంస్థా కాంగ్రెసు పై తగు వత్తిడి తెచ్చి అది తన వైఖరిని పునఃపరిశీలించుకునేటట్లు చేస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని అద్వానీ తెల్పారు.

## 31వ జగజ్జీవన్‌రామ్ భర్తాయ్ పయనం

న్యూఢిల్లీ, జనవరి 28 : "ప్రసంచఆహార సమస్య రోమ్ సమావేశం తర్వాత ఏమిటి ?" అన్న అంశంపై అంతర్జాతీయ గోష్ఠిలో పాల్గొనేందుకు కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖమంత్రి శ్రీ జగజ్జీవన్‌రాం జనవరి 31వ భర్తాయ్ బయలుదేరి వెడతారు.

ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభమయ్యే ఈ గోష్ఠి అయిదు రోజులపాటు జరుగుతుంది. సూడాన్ ప్రభుత్వం ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ గోష్ఠిలో వ్యవసాయాభివృద్ధి, ప్రపంచ ఆహార సమస్య పరిష్కారానికి వర్తమానసదేశాల తోడ్పాటును గురించి చర్చిస్తారు.

ఆహారశాఖ కార్యదర్శి శ్రీ జి. సి. ఎస్. బోరెజు, వ్యవసాయ మంత్రిత్వశాఖ డైరెక్టర్ శ్రీ అజుమాకిన్‌లు శ్రీ జగజ్జీవన్‌రాం వెంట బయలుదేరి వెడతారు.

# పట్టణాల అస్తవ్యస్తపు పెరుగుదల నిరోధ చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 28 : దేశంలోనిపట్టణ ప్రాంతాల అస్తవ్యస్తపు పెరుగుదలను నిరోధించి, సరిదిద్దడానికి ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నదని వర్క్స్, హౌసింగ్ శాఖల సహాయ మంత్రి శ్రీ మోహన్‌ధారియా నేడు తెలిపారు.

పట్టణాల తయారీకి సంబంధించిన విధానపు ముసాయిదా తీర్మానంపై చర్చకు యిక్కడ ఏర్పాటయిన నిపుణుల సమావేశంలో మాట్లాడుతూ, ఎట్టి ఆలస్యం లేకుండా యీ జాతీయ విధానాన్ని రూపొందించాలని ఆయన కోరారు.

దేశంలోని ప్రధాన నగరాల పెరుగుదలను నిలువరించడానికి లేదా తగ్గించడానికి శాసనాలు, ఆర్థిక సంబంధమైన చర్యలు తక్షణం తీసుకోవాలని కోరే యీ ముసాయిదా తీర్మానాన్ని టవున్ ప్లానింగ్ సంస్థ రూపొందించింది.

పట్టణ అస్తులపై సరిమితికి పార్లమెంటులో బిల్లు తీసుకు రావాలని సంకల్పించబడిందని, చట్టా వ్యాపారాన్ని ఎదుర్కొనడానికి సాంఘిక, ఆర్థిక వ్యాయాన్ని సాధించడానికి యిది అవసరమని శ్రీ మోహన్‌ధారియా పేర్కొన్నారు.

వ్యక్తులు గ్రామీణ ప్రాంతాలను వదలడాన్ని ప్రోత్సహించే నిమిత్తం భారతదేశపు సమకాలీన సమాజాన్ని ప్రభుత్వ సభ్యులు ప్రశంసిస్తూ, ఉత్పత్తిని, ఉపాధిని జోడించే ఏ కార్యక్రమం క్రింద, యురుకైన పాయిలు కొంటాయి నగరం చెలువం పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహకాలను సమకూరుస్తున్నదని, యితర రాష్ట్రాలలో కూడా దీనిని ప్రవేశపెట్టవచ్చు పని ఆయన అన్నారు. ఈ విధానికి కేంద్ర సహాయం లభించాలన్న లభిప్రాయాన్నిఆయన వ్యక్తం చేశారు.

టవున్, కంట్రీ ప్లానింగ్ సంస్థ అదనపు చీఫ్ ప్లానర్ శ్రీ సి. ఎస్. చంద్రశేఖర్ ముసాయిదా తీర్మానాన్ని సమర్పిస్తూ పట్టణాలు పెచ్చుగా ఉన్న రాష్ట్రాలలోనే తలసరి ఆదాయం రాష్ట్రాల విభిన్నాభివృద్ధి బుజువు చేస్తున్నదని పేర్కొన్నారు.

# అమెరికాలో గూఢచారి సంస్థలపై దర్యాప్తుకు సంఘం

వాషింగ్టన్, జనవరి 28 : సి. ఐ. ఎ., ఎఫ్. బి. ఐ, తదితర గూఢచారి సంస్థలపై సమగ్రమైన దర్యాప్తు జరిపేందుకు అమెరికన్ సెనెట్ వాటర్‌గేట్ పద్ధతిలోనే ఒక సంఘాన్ని నియమించింది.

అమెరికాలో సి. ఐ. ఎ. కార్యకలాపాల గురించి, అమెరికన్ కాంగ్రెసు (పార్లమెంటు) సభ్యుల పెక్కు వ్యవహారాలు, (త్రాగుడు తదితర) దుర్వ్యవహారాలపై రహస్య ఫైల్సు ఎఫ్. బి. ఐ. తయారు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల గురించి ఈ సంఘం విచారణ జరుపుతుంది.

11 మంది సభ్యులు గల ఈ సంఘం రక్షణశాఖకు చెందిన గూఢచారి సంస్థపైనా, వాణిజ్యశాఖ, విమానదళం నిర్వహిస్తున్న గూఢచారి సంస్థలపైనా, విదేశాంగ శాఖ నిర్వహిస్తున్న గూఢచారి సంస్థపైనా, జాతీయ భద్రతా సంస్థపైనా కూడా ఈ సంఘం విచారణ జరుపుతుంది.

# భారత్ - సోవియట్ మైత్రి పటిష్ఠత: రష్యన్ నాయకుల ఆకాంక్ష

న్యూఢిల్లీ, జనవరి 28: సోవియట్ అధ్యక్షుడు శ్రీ నికొలయ్‌పొడ్గోర్నీ, ప్రధానమంత్రి శ్రీ అలెక్సికొసిగిన్‌లు భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పంపిన సందేశాలలో భారత్— సోవియట్ యూనియన్ ప్రజల ప్రయోజనం కోసం, ఆసియాలోను,మొత్తం ప్రపంచంలో శాంతి శ్రేయస్సు దృష్ట్యాను ఈ ఉభయ దేశాల మధ్య మైత్రి, సహకారం మరింతగా పటిష్ఠం కాగలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

శ్రీ పొడ్గోర్నీ, రాష్ట్రపతి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీఅహ్మద్‌కు ఒక సందేశం పంపుతూ, గత 25 సంవత్సరాలలో భారత్ సాధించిన సాంఘిక, ఆర్థిక ప్రగతి పట్ల, ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పరిరక్షణ, విశ్వశాంతి,భద్రతల పటిష్ఠతకు విజంధ రాజ్యాల ఉద్యమంలో క్రియాశీలక సభ్యునిగా చేస్తున్న కృషిపట్ల సోవియట్ ప్రజలు ప్రగాఢ సంతృప్తిని వ్యక్తం చేశారు.

రానున్న సంవత్సరాలలో భారత్— సోవియట్ యూనియన్‌ల మధ్య పలు రంగాలలో సహకారం మరింతగా విస్తరించగల దన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ కొసిగిన్ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ఒక సందేశం పంపుతూ, ఆర్థిక స్వాతంత్ర్య పరిరక్షణలోను, సాంఘిక పరిణామం, జాతీయ పునరుజ్జీవన కార్యక్రమాల నిర్వహణలో భారత్ విజయాలను సాధించినట్లు గత 25 ఏళ్ల చరిత్ర పట్ల ప్రదర్శితమయిందని అన్నారు.

సోవియట్, భారత్ దేశాల జాతీయ శ్రేయస్సు, శాంతి పరిరక్షణ, ఆసియాలోను మొత్తం ప్రపంచంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొనే దృష్ట్యా, ఈ ఉభయ దేశాలమధ్య సంబంధాలు మరింతగా పటిష్ఠం చెందడం అవసరమన్న అభిప్రాయాన్ని శ్రీ కొసిగిన్ వ్యక్తం చేశారు.

అల్జీరియా అధ్యక్షుడు శ్రీ బుమిదియన్, కీన్యా అధ్యక్షుడు శ్రీ కెన్యాటా, పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు శ్రీ వాల్టర్ స్కేల్ భూటాన్ రాజు వాంగ్‌చుక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్‌జయిద్ సుల్తాన్ అల్—నహ్యాన్, జపాన్ చక్రవర్తి హిరోహిటో ప్రభృతులనుంచి కూడా అభినందన సందేశాలు రాష్ట్రపతికి అందాయి.

## ఆసియన్ బ్యాంకుకు నిధుల పెంపు : ఫోర్డ్ సూచన

వాషింగ్టన్, జనవరి 28 : ప్రస్తుతఆర్థిక సంవత్సరంలో ఆసియా అభివృద్ధి బ్యాంకుకు అదనంగా 12 కోట్ల డాలర్లు సమకూర్చాలని అమెరికన్ కాంగ్రెసును అధ్యక్షుడు ఫోర్డ్ కోరారు.

బ్యాంకు పెట్టుబడికి అమెరికన్ విరాళం 361 లక్షల డాలర్లతో మొదటిదఫా చెల్లింపు కింద ఈ మొత్తం విడుదలకు కోరడం జరిగింది.

గత డిసెంబర్‌లో కాంగ్రెసు ఈ మొత్తాన్ని మంజూరు చేసింది కాని, వాస్తవంగా నిధులు ఇంకా విడుదల చేయలేదు.

అమెరికన్ వీరాళం పెంపుదలవల్ల లాగ్నే యూసియాలో ఆర్థిక పునర్నిర్మాణం, అభివృద్ధి కృషిలో ఈ బ్యాంకు ప్రముఖ పాత్ర వహించడానికి తోడ్పడుతుందని శ్రీ ఫోర్డ్ అన్నారు.

## బ్రిటన్‌లో బాంబు ప్రేలుడు సంఘటనలు: 20 మందికి గాయాలు

లండన్, జనవరి 28: లండన్, మాంచస్టర్‌లలో నిన్న బాంబు ప్రేలుడు సంఘటనలు జరిగి 20 మంది గాయపడ్డారు.

మాంచస్టర్‌లో ఒక డిపార్టుమెంట్ స్టోరులో బాంబు ప్రేలి 19 మంది గాయపడగా, లండన్‌లో ఒక చోట బాంబుప్రేలి ఒక వ్యక్తి గాయపడ్డాడు.

# వాడకం వస్తువుల ప్యాకేజీలపై పరిమాణాల ముద్రణ

న్యూఢిల్లీ, జనవరి 28: ప్యాక్ చేయబడిన సరుకుల వస్తువులు ఇక పై మార్కెట్ చెక్కయిం చడానికి ఆ ప్యాకేజీల మీద ప్యాకింగ్ రేటు, వాటిలో ఉన్న వస్తువులు ఏ రేటీవలకు చెందినవికూడా ఉండేది ముద్రించవలసి వుంటుంది.

చట్ట రీత్యా ఈ నిర్ణయాలు చెయబడుతున్నట్లు పౌరసరఫరాల శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. జార్జి నిన్న చెప్పారు.

ప్రకటించబడిన పరిపాటనానికి తగ్గకుండా ఆ ప్యాకేజీలో సరుకు ఉండేటట్లు ఇప్పుడు సంకల్పించిన చట్టం చూడగలదని కూడా శ్రీ జార్జి "మెట్రిక్ పద్ధతిలోకి మార్పు—ఎట్టం" అన్న విషయమై ఒక అంతర్జాతీయ సమావేశాన్ని ప్రారంభిస్తుట్లు అన్నారు.

ప్రథమంగా 22 ఆఫ్రికా, ఆసియా దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటున్నారు. వీటిలో చాలా దేశాలు మెట్రిక్ పద్ధతిని అనుసరిస్తూ వుండటమో అనుసరించాలని యోచిస్తూ వుండటమో జరుగుతున్నది. మెట్రిక్ పద్ధతిని అనుసరిస్తూ గత 20 సంవత్సరాలుగా తాను గడించిన అనుభవాన్ని భారతదేశం ఇప్పుడు ఆ విధానాన్ని అనుసరించే ఇతర వర్తమాన దేశాలకు లభించజేస్తుందని శ్రీ జార్జి చెప్పారు.

## భారత్‌చే 3 వికెట్లకు 53 పరుగులు

బొంబాయి, జనవరి 28 : భారత్, వెస్టిండీస్ క్రికెట్ జట్టుల మధ్య యిచ్చట జరుగుతున్న 5 వ టెస్టు పోటీలో నేడు అయిదవ రోజున ఆట విరామ సమయానికి భారత్ జట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు నష్టానికి 53 పరుగులు చేశారు. సోల్కార్ 22 పరుగులతోను, ప్రసన్న 1 పరుగుతోను ఆడుతున్నారు. రెండవ ఇన్నింగ్స్‌లో ఇంజనీరు పరుగులు చేయకుండాను, గవాస్కర్ 8 పరుగులుచేసి, విశ్వనాథ్ 17 పరుగులుచేసి అవుటయ్యారు.

## 205 పరుగులకు వెస్ట్‌ఇండీస్ డిక్లేర్

వెస్ట్‌ఇండీస్‌జట్టు తనరెండవ ఇన్నింగ్స్‌లో3 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసి డిక్లేర్ చేసింది.

తొలి ఇన్నింగ్స్‌లో 406 పరుగులకు ఆలౌట్ అయిన భారతజట్టు ఈ పోటీలో గెలవడానికి 420 నిముషాల వ్యవధిలో 404 పరుగులు చేయవలసి వున్నది.

ఇక్కడ వెస్ట్‌ఇండీస్, భారత్‌ల మధ్యజరుగుతున్న చివరి క్రికెట్ పోటీలో నేడు అయిదవ రోజున టీ విరామ సమయానికి వెస్ట్‌ఇండీస్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. గ్రీనిడ్జ్ 37, గ్రీనిడ్జ్ 54, లాయిడ్ 37 పరుగులకు అవుటయ్యారు.

నిన్న ఆట ముగిసే వేళకు తన తొలిఇన్నింగ్స్ 6 వికెట్ల నష్టానికి 373 పరుగులు చేసిన భారతజట్టు నేడు ఫాలోఆన్ తప్పించుకొనేందుకు 32 పరుగులు చేయడానికి చాలా కష్టపడవలసి వచ్చింది. వెస్ట్‌ఇండీస్ జట్టులోని ఆండ్రిస్సన్ గిబ్స్ ధాటికి భారత్ బ్యాట్స్‌మన్ తట్టుకొనడం కష్టమయింది. భారతజట్టు 406 పరుగులకు తొలిఇన్నింగ్స్‌లో ఆలౌట్ అయింది.

## ఐ.ఎల్.టి.డి. సిబ్బంది సమావేశాలు

కొయ్యలగూడెం, జనవరి 28 : పశ్చిమ గోదావరిజిల్లా జంగారెడ్డిగూడెంలో ఆంధ్రప్రదేశ్ ఐ.యల్.టి.డి. కంపెనీ సిబ్బంది 28వ వార్షిక మహాసభలు రెండురోజులపాటు ఇటీవల జరిగాయి.

శ్రీ బి. యస్. మహాదేవసింగ్ మహాసభలకు అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వి. జె. రాజు (వీస్ ప్రెస్టన్ మేనేజర్) జాతీయపతాకావిష్కరణ గావించారు.

శ్రీ టి. పాండురంగమూర్తి స్వాగతం పలికారు. ప్రస్తుత పరిస్థితిలో కార్మికుల స్థితిగతులు సంఘ పురోభివృద్ధి గురించి శ్రీ వి. సి. బోసెస్ (గుంటూరు), శ్రీ కె. వెంకటేశ్వర్లు (గుంటూరు) శ్రీ బి. యస్. బాలాజీరావు (రాజమండ్రి) శ్రీ ఆర్. యస్. నరసింహారావు (గుంటూరు)లు మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ పలుప్రాంతాలనుండి సుమారు 1000 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు. శ్రీ టి. బాసేశ్వరశర్మ వందన సమర్పణ చేశారు.

## సభాపతిగా రేబాల ఎన్నిక

(1వ పేజీ తరువాయి)

రెడ్డి వర్గం చూపగలరని అడుగుతున్నామని శ్రీ ఎం. నానాదాస్ (కాం) అన్నారు. ప్రజలకు ఎక్కువ అవకాశాలు సహకార్యక్రమాల్లో కల్పిస్తూ వుండాలని శ్రీమతి వేదుర్లి భానుతిలకం (కాం) కోరారు.

ప్రతిపక్షంలో వున్న సభ్యులందరిని మెల్లిమెల్లిగా అధికార పక్షంలోకి లాక్కుంటున్నారని యిది ప్రజాస్వామ్యానికి శ్రేయస్కరం కాదని ఒక సభ్యుడు చేసిన వ్యాఖ్యానాన్ని రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రస్తావిస్తూ రాజకీయాలలో హత్య అనేదానికి తావు లేదని ప్రతిపక్షాలు ఎదుర్కొంటున్నది ఆత్మహత్య అని ఎదురు వ్యాఖ్యానం చేశారు. ఈ అన్ని పక్షాలు నూతన సభాపతితో సంపూర్ణంగా సహకరించాలి ఆయన కోరారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇం) ప్రతిపక్షం కేవలం విమర్శించే దృక్పథం అధికార పక్షంలో పోవాలని అటువంటి ధోరణులకు సభాపతి తావీయరని ఆశిస్తున్నామని అన్నారు.

శ్రీయుతులు సుల్తాన్ సలాముద్దీన్‌ఒవైసి (మజ్లిస్) ఎం. వోంకార్ (మార్క్సిస్టు) చీకటి పరశురామనాయుడు (ఎ. ఎ. పి. డి.) కె. రంగదాస్ (పి. ఎస్.) శ్రీమతి జి. ఈశ్వరీబాయ్ (లిప) శ్రీమతి సుమిత్రాదేవి (కాం) శ్రీమతి బి. కళావతి శ్రీమతి విజయలక్ష్మి శ్రీయుతులు కె. బి. నరసప్ప, వీరప్ప, వసంతనాగేశ్వరరావు, రాజగోపాల్‌రెడ్డి, మసూద్‌అహ్మద్, సైదుల్లాబేగ్, జగపతిరావు, కె. నారాయణస్వామి, జి. కోటయ్య, పి. వెంకటరావు, బి. బసప్ప, డి. రాజగోపాలరెడ్డి, దామోదరరావు, మోరిస్, ఎస్. రామచంద్రారెడ్డి, పి. వి. చౌదరి, జి. రత్నయ్య, రామచంద్రరావు, కొండా లక్ష్మణ్, పి. జనార్దనరెడ్డి, సై. వెంకణరావు, పి.రామచంద్రారెడి, ఎం.ఆర్. అప్పారావు, ఎం. వి. సుబ్బారెడ్డి, ఎస్. వెంకటయ్య, ఎం. ఆర్. డీన్, పెల్లకూరి రామచంద్రారెడ్డి, ఎడం చెన్నయ్య, ఎ. భాస్కరరావు, తిరుమలయ్య, జి. సూర్యనారాయణ, సై. ఎస్.ఎస్. మూర్తి, ఎస్. వెంకటరత్నం నాయుడు, వి. చక్రధరరావు, ఎం. నారాయణరెడ్డి, రాజ రాఘవాచారి ప్రభృతులు కూడా మాట్లాడారు.

ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ సభాపతిగా శ్రీ దశరథరామిరెడ్డి సముచితమైన నిర్ణయమన్నారు. అభ్యర్థిత్వ నిర్ణయంలో ప్రతిపక్షాలను విస్మరించామనే విమర్శకంటే అటువంటి అభిప్రాయం వున్నవారు స్వేచ్ఛగా నిర్మొహమాటంగా తమ పక్షంలో సంప్రదించి వుండవలసిందనీ సభాపతి ఎన్నిక ఏకగ్రీవంగా వుండటం సభా నిర్వహణకు హుందాగా వుంటుందని కూడా ఆయన అన్నారు. సభాపతి అయిన వారు మంత్రి పదవిని అభిష్టించరాదు అనే సాంప్రదాయం మంచిదనే అభిప్రాయంతో ఆయన ఏకీభవిస్తూ అయితే రాము ఆ సాంప్రదాయాన్ని ఆచరించలేక పోయామనీ ఈ సమస్యను అనేక దేశాలు చర్చిస్తున్నవని ఎక్కడా యింకా అమలు కావడం లేదనీ యిక ముందు అయినా యిది సాధ్యపడుతుందని ఆశిస్తున్నామని కూడా ఆయన చెప్పారు.

## రేబాల జీవిత సంగ్రహం

హైదరాబాదు,జనవరి 28 : ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా నేడు ఏకగ్రీవంగా ఎన్నికయిన శ్రీ రేబాల దశరథరామిరెడ్డి 1930 నుంచి కాంగ్రెస్‌లో సభ్యుడుగా వుంటున్నారు. 1940లో జరిగిన వ్యక్తి సత్యాగ్రహంలో ఆయన అరెస్టు అయినారు.

నెల్లూరు జిల్లాకు చెందిన కావలిలో1907 నవంబర్ 30వ తేదీన ఆయన జన్మించారు. మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి బి. ఎ.(ఆనర్స్) పట్టాన్ని, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి ఎల్. ఎల్. బి. పట్టాన్ని ఆయన పొందారు. 1932లో ఆయన నెల్లూరులో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. 1947 నుంచి 1951వరకు ఆయన సబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేశారు.

1967 ఎన్నికల్లో ఆయన లోక్ సభకు ఎన్నికయినారు. అంతకు ముందు ఆయన రాష్ట్ర శాసన సభలో సభ్యుడు. 1972లో ఆయన నెల్లూరు జిల్లా అల్లూరు నుంచిశాసన సభకు ఎన్నికయినారు.

1974 జనవరి 1వ తేదీ నుంచి ఆయన కోస్తా ఆంధ్ర ప్రదాళిక, అభివృద్ధి సంఘం అధ్యక్షుడుగా వుంటున్నారు. ఆయన 20 సంవత్సరాల పాటు నెల్లూరు జిల్లా సహకార బ్యాంకుకు అధ్యక్షుడుగా పని చేశారు. మద్రాసు రాష్ట్ర సహకార బ్యాంకు ఉపాధ్యక్షుడుగాను, ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు అధ్యక్షుడుగాను ఆయన పనిచేశారు.

అఖిల భారత సహకార పరిషాలనా సంస్కరణల సంఘంలో ఆయన ఏకైక అనధికార సభ్యుడు. రాష్ట్ర రోడ్డు రవాణా అధికార వ్యవస్థలో ఆయన అయిదు సంవత్సరాలపాటు సభ్యుడుగా ఉన్నారు.

## బస్సు ప్రమాదం

అర్యా! సత్యనారాయణపురం రైలు గేటు వద్ద బస్సుల రాకపోకలు అటు ఎడిదివెళ్లే స్కూలు పిల్లలకు ప్రమాదకరంగా వుంది. అధికారులు ఈ విషయం పట్ల శ్రద్ధ తీసుకోవాలని మనవి.

ఎన్. రాము, ఎమ్మారెస్ బి.టెక్., శాతవాహన కాలేజి, విజయవాడ—3.

## స్కూలర్ షిప్‌లు రద్దు చేయరాదు

అర్యా, ఇంటర్ లింగ్ కోర్సులా మరియే షెడ్యూల్డు కులాల విద్యార్థులకు ప్రభుత్వము ఇచ్చే ఉపకార వేతనములను రద్దు చేసినట్లయితే లోధనా రుసుము, ఇతర రుసుములు చెల్లించడం కష్టమయి విద్యకు స్వస్తి చెప్పవలసి వుంటుంది.

నాన్నవానికి పేరు నాలుగవ తరగతికి, మూడవ తరగతికి చెందిన ఉద్యోగులు. వారి చాలని జీతాలతో పట్టణాలలో కుటుంబాన్ని పోషించుకుంటూ జీతాలు కట్టే చదువు సాగించడం అనేది కష్టమయినదని. విద్యను అభివృద్ధి చేసుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలనే ఉద్యోగులకు తీరని నష్టం కలుగుతుంది. కాబట్టి పేద విద్యలో సాంఘిక సంక్షేమ శాఖామంత్రి గారు మరియు సాంఘికసంక్షేమశాఖ డైరెక్టరు గారు పరిశీలించి పేద విద్యార్థివృద్ధికి తోడ్పడతారని ఆశిస్తున్నాను. ఈవినింగ్ కోర్సు డిగ్రీ విద్యార్థులను కూడా ప్రభుత్వము ప్రోత్సహించి సహకరించాలి.

మల్లి పూడి నాగేశ్వరరావు, (రా స్టూడెంట్ ఆఫ్ ఆంధ్రా యూనివర్శిటి) ఈవినింగ్ కోర్సు.

## బియ్యం దొంగరవాణా

అర్యా ! ఉద్యోగ రీత్యా నేను తరుచు నెల్లూరు, మదరాసు, కడపల మధ్య ప్రయాణంచేస్తూవుంటాను. నా ప్రయాణాలలో నేను మన ప్రాంతంనుంచి బియ్యం దొంగరవాణా కావటం గమనించాను. ఈ దొంగరవాణాలో కొందరు ప్రభుత్వోద్యోగులు కూడా రాంగారీ పడుతున్నారని చెప్పవలసి వస్తోంది. రేణిగుంట,పుత్తూరు వంటి చోట్ల రు. 2.40 కిలో చొప్పున బియ్యం కొని మదరాసులో రు. 4.50 కి అమ్మటం జరుగుతోంది. ఈ వ్యాపారం పరిధిలో ఈ పూ

## గొల్లలమామిడాడ గ్రామపంచాయితీ
## టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకా గొల్లలమామిడాడ గ్రామ పంచాయితీకి ఈ దిగువ పనులు చేయుటకు తేది 12—2—1975 మధ్యాహ్నం గం. 3—00వ వరకు టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు, అదే రోజు మధ్యాహ్నం గం. 3—00 వి. లకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. టెండరునమూనాలు అదితరవివరములు ఆఫీసుపనివేళలలో తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | ఎస్టిమేటువిలువ | కట్టవలసిన ధరావతు |
|---|---|---|---|
| 1. | ఈ పంచాయితీ పరిధిలో సిమ్మెంటు డ్రయినులు నిర్మించుట. | రు.16650—00 | రు.415—00 |
| 2. | మానియలు సిబ్బందికి 1974—75 సం. నకు హాండ్‌లూమ్ దుస్తులు సప్లయి చేయుట. | జత 1కి | రు. 50—00 |
| 3. | నెం. 500—19 ఎ డి పి రట్టసు కార్టు (54cft (6′×3′×3′) (స్టెర్లింగుది) స్టెర్లింగు సప్లయి చేయుట మరియు ట్యూబులు సప్లయి చేయుట. | జత 1కి | రు. 50—00 |

(సం.) వి వీరరాఘవులు, బి. ఏ.,
కార్యనిర్వాహణాధికారి, జి. మామిడాడ.

## దక్షిణ మధ్య రైల్వే
### టెండరు నోటీసు నెం. 2/WP/15 dt. 7-1-75

రాయనపాడు రైల్వేస్టేషను సమీపంలో ఉద్దేశించిన వాగన్ వర్క్‌షాపు ప్రాజెక్టు నిర్మాణ సందర్భమున ఈ క్రింద తెలియపరచిన పనికి డివిజనల్ ఇంజనీర్, వాగన్ వర్క్‌షాప్ ప్రాజెక్టు, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడవారు తేది 10—2—75 సా. 3 గంటల వరకు సీలు చేసిన టెండర్లను కోరుతున్నారు.

| వ.నెం. | పని వివరములు | పని సుమారువిలువ | ధరావతు |
|---|---|---|---|
| 1. | ఎస్. సి.160 మోడలుఫార్వర్డ్ కంట్రోల్ 2డబ్ల్యు.డి. లీఫ్ ట్రక్ కాళ్, అండ్ ఛాసిస్ ఫ్రైన మిని బస్ బాడీ నిర్మించుట. (ఒక ఐటం మాత్రం) | రు. 17000 | రు. 425 |

ఈ క్రింది పంతకపుదారుని నుండి పొందిన నిర్ణీత ఫారములలోనే టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు ఫారముల ఖరీదు రూ. 10 వంతున చెల్లించి 7—2—1975 సా. 5 గంటల వరకు స్వయంగాను, రు. 12—00 వంతున చెల్లించి 1—2—1975 వరకు పోస్టుద్వారాను టెండరు ఫారములు పొందవచ్చును. ఈ రుసుమును చీఫ్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాదు, డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ, సికింద్రాబాద్, సోలాపూర్, హుబ్లి వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఏ స్టేషనుమాస్టరుకైనను చెల్లించి, రసీదును టెండరు ఫారముల కొరకు పంపే దరఖాస్తుకు జతపరచవలెను. ఈ ఆఫీసులో సరైన ఎట్టి చెల్లింపులు ఆమోదించబడవు. ఈ డబ్బు తిరిగి ఇవ్వబడదు. ధరావతును 10—2—75 మ. 2 గంటలలోపు చెల్లించవలెను. టెండర్లును 10—2—75 సా. 3—30 గంటలకు తెరిచెదరు.

టెండరు డాకుమెంట్లు 20—1—1975 నుండి అన్ని పని రోజులలోనూ మ్మకమునకు లభించును.

డివిజనల్ ఇంజనీర,
వాగన్ వర్క్‌షాప్ ప్రాజెక్టు
విజయవాడ.

Pub. 342/74-75

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
### ప్రజాపనుల శాఖ-మురుగు నీటి పథకము విభాగము
### సూపరింటెండింగ్ ఇంజినీరువారి కార్యాలయము
### స్పెషల్ డ్రెయినేజి సర్కిల్ - చీరాల, ప్రకాశం జిల్లా
## టెండరు నోటీసు
### No. 4/74-75/1933M dt. 28-12-74

1. ఈ దిగువ నుదహరించిన పనికి లంప్సమ్ ఫారములలో సీల్డు టెండర్లు 1, 2 మరియు 3 వ తరగతుల రిజిస్టర్డు సివిల్ కంట్రాక్టర్లనుండి పేరొందిన ఫారములనుండి దిగువ సంతకముదారునే తేది13—2—1975 సాయంత్రము 3.30 గంటలకు తీసుకొనాలనే రోజు సాయంత్రము 4.00 గంటలకు తెరవబడును.

| వెం. | పని పేరు | ధరావత్తు సొమ్ము | బ్యాంకు గ్యారంటి భద్రపరచవలసిన డబ్బు | పని పూర్తి చేయవలసిన కాలము | అమ్మకపు వన్నుతోనూ టెండరు షెడ్యూలు ఖరీదువాపసు చేయబడనిది |
|---|---|---|---|---|---|
| 1. | ప్రకాశంజిల్లా, చీరాల తాలూకాలో (కి.మీ. 100.00) పై 62/4 పెద్ద అప్పరు డ్రయినుకు, కొమ్ము మీద్దు తాలకు అడ్డంగా అందరు డ్రయిన్లు నిర్మించుట | రు. 3075 | రు. 2050 | 5 మాసములు | రు. 36.50 |

2. టెండరు డాక్యుమెంట్లు కొరకు దరఖాస్తులు ఈ కార్యాలయమునకు తేది 1-2.1975 వరకు ఆఫీసు పని చేయు సమయములలో ఉదయము గం. 10.30 నుండి సాయంత్రము గం. 5.00 వరకు చేరవచ్చును. సదరు తేది తర్వాత వేరు దరఖాస్తులు అంగీకరించబడవు. దరఖాస్తుదారులు సదరు దరఖాస్తునకు వారు రిజిస్టర్డు కంట్రాక్టరు అయిన విషయము తెల్పు సకల జబితాపత్రములను జతపర్చవలెను. సరి అయిన చిరునామా లేకుండా యిచ్చు దరఖాస్తులు అంగీకరించబడవు.

3. టెండరు షెడ్యూల్సు సూపరింటెండింగ్ ఇంజనీరు, చీరాల, వారి కార్యాలయమునందు తేది 4.2.1975 నుండి 7.2.1975 వరకు ఆఫీసు పని చేయు దినములలో ఉదయం గం. 10.30 నుండి సాయంత్రము 5.00 గంటలవరకు అమ్మబడును.

4. టెండరు షెడ్యూల్సు ఖరీదు. "882 క్యాష్ రెమిటెన్స్— ఏ. డబ్ల్యు. రెమిటెన్స్ III అదర్ రెమిటెన్సెస్" యు టి క్రెడిట్ అప్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డ్రయినేజి డివిజను చీరాలవారి పేర నబ్ ట్రెజరీలో చెల్లించి సదరు చెలానాను టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొను దరఖాస్తునకు జతపర్చవలెను. టెండరు షెడ్యూల్సు స్వయముగా గాని వారి అధికారము పొందిన ఏజంట్లు ద్వారా గాని పొందవచ్చును. టెండరు షెడ్యూల్సు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

5. ఎట్టి కారణము తెలియపర్చకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లనుగాని ఏ దశనందైనను నిరాకరించుటకు చీరాల స్పెషల్ డ్రయినేజి సూపరింటెండెంట్ ఇంజనీరు వారికి సంపూర్ణాధికారము కలదు.

6. ఇతర వివరములు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము నందు ఆఫీసు పని చేయు దినములలో తెలిసికొనవచ్చును.

చీరాల.
తేది28—12—74
DIPR&T 50/Advt/75

(సం.)ఎ. కె. రాజు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
స్పెషల్ డ్రయినేజి సర్కిల్, చీరాల.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

## ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ
### వేలము నోటీసు
### అడవి ఫలసాయముల వేలము

చిత్తూరు జిల్లాలో ఈ క్రింద పేర్కొనబడిన అటవీ ఫలసాయముల వేలము నిమిత్తము ఆఫీసు పనివేళలలో ఆఫీసు నందు వేలము జరుగును. వేలము పాటదారులు తమ పేరు నమోదు చేసికొనవలెను. వేలము పాటదారులు వారి పేరు నమోదు చేసికొనుటకు ఒక్కొక్క వేలానికి రూ. 10 చొప్పున రుసుము చెల్లించవలెను. వేలము పాటదారులు వారి పేరు నమోదు చేసికొనుటకు ఆఫీసు పనివేళలలో ఆఫీసు నందు సంప్రదించవలెను.

| వేలము నెం. | వివరము | వేలము తేది | సమయము |
|---|---|---|---|
| 1. | పలమనేరు రేంజిలోని కుప్పం సెక్షన్ పరిధిలోని కుప్పం, పెద్దపంజాణి, పలమనేరు, గంగవరం, పుంగనూరు, సదుం, పాలసముద్రం, పెద్దపంజాణి, బి.కొత్తకోట, పుంగనూరు, సదుం, పాలసముద్రం, పలమనేరు, గంగవరం, కుప్ప

## వ్యూరాడాన్ కీటకనాశిని

వ్యూరాడాన్ కీటకనాశిని పరిపైనుకోవడం—గుళికరూపంలో వుండి అనేక రకాల తెగుళ్ళను అరికట్టే అంతర్గత కీటకనాశిని.

వ్యూరాడాన్ కీటకనాశిని:

- తెల్లకంకి, మిడతలు, గాల్‌మిడ్జ్, కిందినల్లాలు మొదలైన వాటిని అరికడతాయి.
- ఏ ప్రత్యేకమైన ఉపకరణంతో పనిలేకుండా చేతులతో సురక్షితంగా వాడవచ్చును.
- వానవలన కొట్టుకుపోవు.
- మందుమొక్క పదార్థాలను గింజలో మిగిల్చవు: గింజ రుచిని మార్చవు.

వాణిజ్య వివరాలకు ఈ దిగువ చిరునామాకు వ్రాయండి:

రాలీస్ ఇండియా లిమిటెడ్
పెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్
వ్రజాశక్తి నగర్, మొగల్రాజపురం,
విజయవాడ-10

రాలీస్ ఇండియా లి.,
పెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్, 21, రేవన్‌షా స్ట్రీట్,
బొంబాయి 400 001



## గొంతునొప్పి కలిగినపుడు డాక్టరుగారు తన కుమార్తెకు ఏమి ఇచ్చారు?

స్పెషిల్స్
మీ దగ్గు మరియు గొంతు-నొప్పి స్పెషలిస్ట్

రోగులకు డాక్టర్ల చికిత్సద్వారా బాగా పనిచేయబడిన అందరి రెండు విశేషగల రోగ-నిరోధక వజ్రాలు గొంతు నొప్పి కారక క్రిములను తుంచును-సత్వరంగా విశ్వసనీయమైన విధమున!

శ్రీ గుణకారి రుచికరమైన మకరందపు
లెమన్-ఆరెంజ్ రెగ్యులర్

CHBS-55-152 TL







# గుంటూరు సూపర్‌బజార్‌కు రు. 2.15 లక్షలతో భవనం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జనవరి 28: గుంటూరు సూపర్ బజారు ఆవరణలో రెండు లక్షల 15 వేల రూపాయల వ్యయముతో నిర్మించబోవు భవనమునకు సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ టి. లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. 50,000 కన్నా ఎక్కువ జనాభా ఉన్న ప్రదేశములలో సూపర్ బజార్లు ప్రారంభించుటకు ఆలోచించి జరుగుచున్నాయని సూపర్‌బజార్లు ఉన్నత్తి కూడా ప్రారంభించాలనీ, లాభము నష్టము లేని విధముగా ధరలు నిర్ణయించడానికి ఆలోచనలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రిజిస్ట్రారు స్వయం ఉపాధి పథకం క్రింద నాలుగు లారీలు యిచ్చారు. ఒక్కొక్క లారీ ఒక లక్ష 9 వేల రూపాయల ఖరీదు చేస్తుంది.

జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అధ్యక్షత వహిస్తూ గ్రామాలలో మహిళా మండలుల సహకారంతో మిని సూపర్ బజారు ప్రారంభించాలని సూచించారు.

మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఉమామహేశ్వరరావు స్వాగతం చెప్తూ సూపర్‌బజార్ ద్వారా వెయ్యి టన్నుల బియ్యం విడుదల అయినాయనీ మిమారి కిలో రు. 1.80 చొప్పున, అక్కడక్కడ రు. 1.65 చొప్పున విక్రయించడానికి ఏర్పాట్లు జరిగాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక గవర్నరుగా ప్రమాణస్వీకారం చేస్తున్న శ్రీ పోలారెడ్డి.


మూడు సంవత్సరములు గ్యారంటి స్విచ్చెస్
ANCHOR
ANCHOR INDUSTRIES
Bombay-400 002.



పొంగల్ యాత్రిక
పారిశ్రామిక ప్రదర్శన
1975
అన్నానగర్, మద్రాసు
మ. 2 గం.— రాత్రి 10 గం. వరకు
ప్రవేశము 50పై. ఈరోజు కార్యక్రమం 29.1.75 సా.6.30గంటలకు ఉచితఫిలిం ప్రదర్శన మహాన్ "అన్నియం పిథవుక్" (తమిళం) కళైరంగం 6.30 గం. లలిత & గీత భరతనాట్యం ప్రవేశంఉచితం. బెల్జియంకు చెందిన వాన్ డెన్ ఇండో మల్టీవిషన్‌ను దర్శించండి.
ప్రత్యేక బస్సులు రాత్రి 10.30గం.వరకు


## కెనడా నుంచి గుంటూరుకు రిగ్

కెనడా దేశంలోని విన్నిపెగ్ నగరముండి జాన్. కుంకెల్ నాయకత్వంలో ఒక సమ్మా ద్భాన బృందము గుంటూరు వచ్చినది. మునిసిపల్ కౌన్సిలు హాలులో మాజీ అధ్యక్షుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య రెండు నగరములు సంయుక్త పథకాలు నిర్వహించవలసినదిగా కోరారు. శ్రీ కుంకెల్ సమాధానము చెపుతూ గుంటూరు నీటి సరఫరా నిమిత్తము తమ నగరము మండి ఒక రిగ్ పంపుటకు కృషి చేస్తామని వాగ్దానం చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. ఎంద్రయ్య అధ్యక్షత వహించారు. కమిషనరు శ్రీ జి. నారయ్య స్వాగతం చెప్పారు.

## కల్తీ నేరానికి శిక్షలు

తిరు తిరువండారములలో కోల్డ్‌డ్రింక్ కల్తీ చేసిన నేరమునకు పి. మస్తానులాన్, మహబూబ్‌ఖాన్‌లకు 6 నెలలు జైలుశిక్షా, 1000 రూపాయలు జరిమానా విధిస్తూ మొదటి తరగతి అదనపు మేజిస్ట్రేటు శ్రీ అప్పారావు తీర్పు యిచ్చారు.

కల్తీమానె అమ్మినందుకు చింతా వెంకటేశ్వర్లు, చింతా శకుంతలలకు 300 రూపాయలు జరిమానా విధించారు. పాలకల్తీ నేరమునకు నిళ్ళంకర మోహన్‌రావుకు 400 రూపాయలు విధించారు.

## జూద గృహాలపై దాడి

సర్కిల్ యిన్‌స్పెక్టరు శ్రీ రామన్న మరియు కె. వి. సత్యనారాయణ జూద గృహాముల పై దాడి జరిపి 45 మందిని అదుపులోనికి తీసికొన్నారు. 1700 రూపాయల నగదు కూడా స్వాధీనం చేసికొన్నారు. ఎడిషనల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు 15 మంది స్త్రీలకు అక్రమ నడతకు ఒక్కొక్కరికి 50 రూపాయలు జరిమానా విధించారు.

—o:o—

## నిర్మల, స్వర్ణలతల భరతనాట్య ప్రదర్శన

విజయవాడ, జనవరి 28 : స్థానిక కనక దుర్గా కళాసమితి ఆధ్వర్యాన ఆమోన్న సాయంకాలం, ఇక్కడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాలులో మదరాసుకు చెందిన కుమారి నిర్మల, కుమారి స్వర్ణలతల భరతనాట్య ప్రదర్శన జరిగింది.

కుమారి నిర్మల నృత్య ప్రదర్శనలలో "భావయామి రఘురామం" అనే రాగమాలిక (రటువక తాళం) కృతికి సంబంధించిన అంశం ప్రేక్షకుల ప్రశంసలను ఎంతగానో చూరగొన్నది. అందులో రామాయణ కథా వికాసాలు వివిధ భంగిమలతో ఆమె చక్కగా ప్రదర్శించారు.

తమిళంలో "పదాల"కు సంబంధించి కూడా కుమారి స్వర్ణలత, కుమారి నిర్మల చక్కగా నృత్య ప్రదర్శనలు చేశారు. కుమారి నిర్మల "నటనం సెయ్యుం" (తమిళం) అనే "కల్పనా స్వరం"కి సంబంధించి చేసిన నృత్య ప్రదర్శన కూడా ఎంతో రమణీయంగా చేశారు. ఇదిగాక "బాలగోపాల" తరంగం (కూచిపూడి నృత్యం) కూడా ప్రేక్షకుల మన్ననలను ఎక్కువగా చూరగొన్నది.

ప్రేక్షకులతో హాలు క్రిక్కిరిసింది. వీరిద్దరికి మంచి భవిష్యత్తు ఉంటనిపించింది.

ఆర్కెస్ట్రాలోని శ్రీయులు టి. ఎన్. వేలుస్వామి (నట్టువంగం, పాట), ఆర్. కె. మూర్తి (మృదంగం), సెందిల్వేల్ (వయోలిన్), పార్థసారథి (క్లారినెట్) భరతనాట్య ప్రదర్శనకు చక్కగా సహకరించారు. మేకప్ (రాధ) ఆకర్షణీయంగా నిర్వహించబడింది.

—:o:—

## సి.బి.ఐ. చే గోరఖ్‌పూర్‌లో కొందరు రైల్వే ఉద్యోగుల ఇళ్ళు సోదా

సమస్తిపూర్, జనవరి 28: జనవరి 2 వ తేదీన సమస్తిపూర్ రైల్వే స్టేషన్ వద్ద జరిగిన బాంబు పేలుడు సంబంధమైన దర్యాప్తు జరుపుతున్న కొందరు సి. బి. ఐ. అధికారులు, గతవారం గోరఖ్‌పూర్ వెళ్ళి అక్కడ రైల్వే ఉద్యోగులు కొందరిని ప్రశ్నలు వేసి దర్యాప్తు జరిపినట్లు తెలుస్తున్నది.

వారు అక్కడ కొన్ని ఇళ్ళు సోదా జరిపి గుర్తు తెలియని కొన్ని ప్రదేశాలకు కూడా వెళ్ళారని తెలుస్తోంది.

సమస్తిపూర్ డివిజన్‌లో అరెస్టు చేయబడిన 12 మంది రైల్వే ఉద్యోగుల ఫోటోలు కూడా వారు తీసుకున్నారు.

—o:o—

షిల్లాంగ్, జనవరి 28: జనవరి 3 వ తేదీన అయిజాల్‌లో నుంగ్లారు పోలీస్ ఉప్పరాధికారుల మధ్య జరిగిన సంఘటన సందర్భంగా ఒక మహిళ సహా 15 మందిని నిర్బంధంలోకి తీసుకున్నట్లు ఇక్కడకు అందిన అధికార వార్త తెలుపుతున్నది.

# పోర్చుగల్ ప్రభుత్వంలో చీలికలు: అంతర్యుద్ధప్రమాదం

లిస్బన్, జనవరి 28: పోర్చుగల్‌లో నిలుంబ్రత్వాన్ని వెలికొల్పడానికి తమ పార్టీ ప్రయత్నిస్తున్నదన్న వార్తలు నిజం కాదని పోర్చుగల్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వారో కున్హాల్ నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు.

సోషలిస్టు నాయకుడు మారియో సారెస్ చేసిన ప్రకటనకు, కున్‌హాల్ సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు. పోర్చుగల్‌లో అంతర్యుద్ధం వచ్చే ప్రమాదం కలదని సోషలిస్టు నాయకుడు అన్నారు.

అంతర్యుద్ధాన్ని గురించి మాట్లాడుతున్నది పోర్చుగీస్ ప్రజలు కాదని, ఫాసిస్టు కుట్రదారులని కమ్యూనిస్టు నాయకుడు అన్నారు.

ఐక్యసంఘటన ప్రభుత్వంలో కమ్యూనిస్టు సోషలిస్టులు వున్నారు. వీరి మధ్య విభేదాలు బహిర్గతం కావడం ఇదే ప్రథమం. ఇందువల్ల రాజకీయ ఉద్రిక్తతలు అధికమైనవి.

సోషలిస్టు నాయకుడు మారియోసారెస్ ఒక ప్రకటన చేస్తూ దేశంలో అంతర్యుద్ధం విదేశీదోక్యం, ఆర్థిక దిగ్బంధనం సంభవించే ప్రమాదం కలదని ప్రజలకు హెచ్చరించారు.

దేశంలో తీవ్రవాదుల చర్యలు కొనసాగినే ప్రకటనం తప్పదని ఆయన అన్నారు.

ట్రేడ్ యూనియన్ శాసనం విషయములో ప్రభుత్వంలో చీలిక వచ్చినందున రాజకీయంగా ఉద్రిక్త స్థితి ఇప్పటికే నెలకొన్నదని, ఒపార్టో నగరంలోనూ పక్కాలు దవర్జన్య చర్యలు జరిగినందువల్ల ఈ ఉద్రిక్తత మరింతగా పెరిగిందని ఆయన అన్నారు.

సెంటర్ డెమొక్రాటిక్ పార్టీ మహాసభ ఈ దవర్జన్య చర్యల ఫలితంగా రద్దు అయింది.


## కృతజ్ఞత

కృష్ణాజిల్లా పెద ఆపుటపల్లిలో పెయింట్ జోసెప్ పిక్చర్స్ వారి "విచిత్రరాజు" షూటింగ్ జయప్రదమగుటలో తోడ్పడిన శ్రీయులు 1. తమ్మా జోసెఫ్‌బిషప్ 2. రెవరెండ్ ఫాదర్ జక్కరియాస్ 3. రెవరెండ్ ఫాదర్ చాకో 4. రెవరెండ్ ఫాదర్ కీమెంట్ 5. రెవరెండ్ ఫాదర్ బాలస్వామి 6. రెవరెండ్ ఫాదర్ ఎం. జోజి 7. మాతంగి మరియన్న 8. గోగులమూడి బాలస్వామి 9. ఆళ్ళనారాయణరావు గార్లకు మా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు సమర్పించుకొనుచున్నాము.

సవరణ: బిషప్‌గారి అనుమతి లేకుండా బి. జె. టి. పిక్చర్స్ అని ప్రకటించినందుకు క్షమించ ప్రార్థన. వారి సూచన మేరకు పెయింట్ జోసెప్ పిక్చర్స్‌గా మార్పుట జరిగినది. శ్రీ బి. వినోద్‌కుమార్ (బాబ్జీ) ని మా వర్కింగ్ పార్టనర్‌గా తొలగించడమైనది.

ఇట్లు,
వి ర్మా త లు:
ఎస్. జె. పిక్చర్స్, మద్రాసు—5 } వి శివరావు, ఎన్. వెంకటేశ్వరరావు



## శ్రీ లక్ష్మీ పైనాన్స్ కార్పొరేషన్

కెనాల్ రోడ్, విజయవాడ 1.

26—1—75వ తేదీన జరిగిన మొదటి నెల ప్రదక్షిణ్యత్తితం డ్రాలు న్యాయ నిర్ణేతలైన ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖామాత్యులు గౌ. జస్టిస్ ఆనందరావు, M.A.LLb, విజయవాడ పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంటు, MLA శ్రీ [illegible] పాటి రామారావు, ది ఆంధ్రబ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీ డి.ఎస్.మూర్తి, దేశీయ బ్యాంకు విజయవాడ—1 మేనేజరు శ్రీ బుమ్మ రంగారావు [illegible] శ్రీ కవన్ లక్ష్మీనారాయణ, మరియు శ్రీ దుర్గా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ బొట్టా కొండలరావు గార్లచే ప్రముఖులు, పత్రికల సమక్షములో పై న్యాయ నిర్ణేతలచేత 6 డ్రాలు వరుసక్రమములో తీసి యీ క్రింది నెంబర్లు, గెలవారు బహుమతి గ్రహీతలైనవారని న్యాయనిర్ణేతలచేత ప్రకటించడమయినది.

| | | | |
|---|---|---|---|
| 1వ ప్రైజు | రూ. | 20,116—00 | క్యాష్ సర్టిఫికెట్ నెం. 365 |
| 2వ ప్రైజు ఎ) | రూ. | 1,106—00 | క్యాష్ సర్టిఫికెటు నెం. 138 |
| బి) | రూ. | 1,106—00 | క్యాష్ సర్టిఫికెటు నెం. 599 |
| సి) | రూ. | 1,106—00 | క్యాష్ సర్టిఫికెటు నెం. 824 |
| డి) | రూ. | 1,106—00 | క్యాష్ సర్టిఫికెట్ నెం. 795 |
| ఇ) | రూ. | 1,106—00 | క్యాష్ సర్టిఫికెటు నెం. 1244 |

పోతిన ప్రకాశరావు, వడేపురు నరశింహం, మేనేజింగ్ పార్టనర్లు.



INSIST ON
artee
ISI MARKED QUALITY PRODUCTS

★డిడిటి 50% డబ్ల్యుడిపి 25% ఇసి
★బి.హెచ్.సి 50% డబ్ల్యు డిపి
ఎండ్రిన్ 20% ఇసి
థియోనల్ 35% (ఎండోసల్ఫాన్)
★కార్బారిల్ 50% డబ్ల్యుడిపి
★ఆల్డ్రిన్ 30% ఇసి వగైరా
ఆంధ్రప్రదేశ్‌కు సోల్‌డిస్ట్రిబ్యూటర్లు:
ఢిల్లీ పెర్టిలైజర్ (లీడర్)
248, కట్రా పీరన్, లిలీబజారు
ఢిల్లీ— 6.
స్టాకిస్టు: ధనుకా ప్రైవేట్ లిమిటెడ్
14—4—334 బేగంబజారు,
గోషామహల్ స్టేడియం రోడ్,
హైదరాబాద్— 500012.













నిజాం రాజాబాగ్, కంబంగ్రంవీధి, రాజమండ్రి. ★వేణుగోపాల్ ఇంజినీరింగ్ కంపెనీ, నాగవరపుబుచ్చయ్యసత్రంఎదురుగా, రాజమండ్రి—1 ★వేణుగోపాల్ ఇంజినీరింగ్ కంపెనీ, స్టేషన్‌రోడ్, నిడదవోలు. ★భారత్ ఇంజినీరింగ్ కంపెనీ, కాన్వెంట్‌వీధి, విజయవాడ. ★లక్ష్మి ఇంజినీరింగ్ కంపెనీ, కాన్వెంట్‌వీధి, విజయవాడ—1. ★సుందరరాజులు & కంపెనీ, గాంధినగర్ నెల్లూరు. ★ జాన్సా ఎలక్ట్రికల్స్ & కంపెనీ, కడిరి. ★శేషా & రావు, కాన్వెంట్‌వీధి, విజయవాడ—1. ★బుడా ఇంజినీరింగ్ కంపెనీ, బృందావనం నెల్లూరు. ★(శ్రీనివాస హార్డ్‌వేర్‌మార్టు, హైరోడ్, చిత్తూరు. ★గోవర్ధన్ (లేడర్స్), హైరోడ్, చిత్తూరు ★యువ్రైటెడ్ ఏజన్సీస్, మెయిన్‌బజారు, మదనపల్లి. సంభవాని ఏజన్సీస్, మెయిన్‌బజార్, మదనపల్లి. ★కలపల ఎన్‌టర్‌ప్రైజెస్, ధర్మవరం. ★రామచంద్ర ఏజన్సీస్, విటల్‌బిల్డింగ్స్, హిందుపూర్.